

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రాజేశ్వర్‌రావు, కంచి మహేందర్

జీఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు

ఫతేనగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. ఫతేనగర్ డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకుడు కంచి మహేందర్ ఆధ్వర్యంలో ఫతేనగర్ ఫ్లైఓవర్ సమీపంలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ.. కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్ ప్రకటించిన సంస్కరణలతో దేశ ప్రజలందరికీ ఊరట లభిస్తుందన్నారు. కార్యక్రమంలో రఘు, బాలేష్, మహాలక్ష్మి, శివ, అశోక్, సురేశ్, రమేష్ పాల్గొన్నారు.



కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించిన అధికారులు

ఘనంగా కాళోజీ జయంతి

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో మంగళవారం కాళోజీ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ శ్రీకాంత్ మాట్లాడుతూ.. తెలంగాణ కోసం కాళోజీ చేసిన సేవలను, ఆయన రచనలను గుర్తు చేసుకున్నారు. ఉద్యమాల్లో ఆయన పాత్రను కొనియాడారు. కార్యక్రమంలో సర్కిల్ 24 ఉప కమిషనర్ గంగాధర్, చెన్నారెడ్డి, సేవా ఇస్లావత్, చాముండేశ్వరి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

బాలానగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 13 వరకు నిర్వహించే మెగా లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బాలానగర్ సీఐ టి.నర్సింహరాజు ప్రజలకు సూచించారు. లోక్ అదాలత్‌తో సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. చిన్నచిన్న కేసులకే కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని, ఎవరైనా తమ కేసుల్లో రాజీ కుదుర్చుకోవాలనుకుంటే సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9490617114 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం

బాలానగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో వృద్ధుడు, మహిళ అదృశ్యమయ్యారు. చింతల్ ఎన్‌టీఆర్‌నగర్‌లో నివాసముండే ఆరోళ్ల బాలరాజు(63) తన సొంత ఊరు వెళ్తానని ఆదివారం కొడుకు లక్ష్మణ్‌కు చెప్పి వెళ్లాడు. సోమవారం లక్ష్మణ్ తన తల్లికి ఫోన్ చేయగా బాలరాజు ఇంటికి రాలేదని చెప్పడంతో సమీప బంధువుల వద్ద ఆరా తీశాడు. ఫలితం లేకపోవడంతో మంగళవారం బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మరో ప్రాంతంలో మహిళ..

రామ్‌రెడ్డినగర్‌లో నివసించే కత్రాజు రాజు భార్య సంతోషి(43) సెప్టెంబరు 1న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బంధువుల వద్ద ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో రాజు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అదృశ్యమైన వారి ఆచూకీ తెలిస్తే 9490617114 నంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని బాలానగర్ సీఐ నర్సింహరాజు సూచించారు.

సవాళ్లను ఎదుర్కొని ముందుకెళ్లాలి

జేఎన్‌టీయూ అధికారులకు విద్యా కమిషన్ చైర్‌పర్సన్ సూచన

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): విశ్వవిద్యాలయ కార్యకలాపాల నిర్వహణలో ఉన్న సవాళ్లను ఎదుర్కొని ముందుకు వెళ్లాలని తెలంగాణ విద్యా కమిషన్ చైర్‌పర్సన్ ఆకునూరి మురళి సూచించారు. మంగళవారం కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూను తెలంగాణ విద్యా కమిషన్ చైర్‌పర్సన్ ఆకునూరి, సభ్యులు ప్రొఫెసర్ పి. ఎల్.విశ్వేశ్వర్‌రావు, డాక్టర్ చారకొండ వెంకటేష్, కె.జ్యోత్స్న శివారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించి విశ్వవిద్యాలయ కార్యకలాపాల గురించి ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆకునూరి మురళి మాట్లాడుతూ.. ప్రభుత్వం రూపొందించే విద్యా విధానాలతో పాటు పరిశోధనలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఆకునూరి మురళి తదితరులు

పారిశ్రామిక రంగంలో భాగస్వామ్యాన్ని మెరుగుపర్చాలని విశ్వవిద్యాలయ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ వీసీ డాక్టర్ టి. కిషన్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్, డైరెక్టర్ డాక్టర్ కె.విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



సఫ్దర్‌నగర్‌లో పర్యటిస్తున్న జడ్సీ, కార్పొరేటర్

నాలా పరివాహక ప్రాంతాల్లో జడ్సీ, కార్పొరేటర్ పర్యటన

అల్లాపూర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ సఫ్దర్‌నగర్‌లోని నాలా పరివాహక ప్రాంతాన్ని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్, అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాముని చెరువు, సున్నం చెరువుల వైపు వచ్చే నాలాలు ఒక్కోసారి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో సఫ్దర్‌నగర్‌లోని లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు చేరుతుందన్నారు. ఎస్ఎన్‌డీపీ రెండో ఫేజ్‌లో మంజూరైన పనులను త్వరగా ప్రారంభించాలని అధికారులను కోరారు. జడ్సీ అపూర్వచౌహాన్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా నాలా క్లీనింగ్ పనులను వేగవంతం చేస్తామన్నారు. కార్యక్రమంలో వీరారెడ్డి, నాగుల సత్యం, అబ్దుల్ హమీద్, సయ్యద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



హైటెన్షన్ రోడ్డులో పర్యటిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు, అధికారులు

రోడ్డు పనులను త్వరలో ప్రారంభిస్తాం

హైదర్‌నగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆదిత్యనగర్ హైటెన్షన్ రోడ్డులో త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం విద్యుత్, జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసులతో కలిసి ఆదిత్యనగర్ రోడ్డులో పర్యటించారు. హైటెన్షన్ రోడ్డులో ఉన్న పోల్స్ ట్రాఫిక్ అనుమతులు వంటి విషయాలపై అధికారులతో మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ జానయ్య, జీహెచ్ఎంసీ ఏఈ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1పై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

పంజాగుట్ట, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గ్రూప్-1 ఫలితాలపై హైకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని పలువురు నిరుద్యోగులు అన్నారు. స్థానికసంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే స్థానిక ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో కాంగ్రెస్ ప్రభుత్వానికి చూపుతామని హెచ్చరించారు. ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చినా నోటిఫికేషన్లు ఎందుకు ఇవ్వడం లేదు, ఖాళీలు ఎందుకు భర్తీ చేయడం లేదని వారు ప్రశ్నించారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో 'రెండు లక్షల ఉద్యోగాల సాధన కోసం నిరుద్యోగుల పోరుబాట' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. జేఏసీ



సమావేశంలో పాల్గొన్న జేఏసీ ప్రతినిధులు, నిరుద్యోగులు

అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. నిరుద్యోగ యువత మీద రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని మండిపడ్డారు. స్థానికసంస్థల ఎన్నికలకు ముందే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలన్నారు. ఝాన్సీ, ఎడపాక రవి, బండారి రాజు, కృష్ణమూర్తి, ఉమ, వర్ధన్, గోపీచంద్, హుస్సేన్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ప్రగతినగర్ కాలనీవాసులు

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

హైదర్‌నగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రగతినగర్‌లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్పొరేటర్ హమీద్‌పటేల్‌తో కలిసి కాలనీవాసులు ఎమ్మెల్యే గాంధీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్వరలోనే కాలనీలో పర్యటించి అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అసంపూర్తిగా ఉన్న రోడ్లను వీలైనంత త్వరగా పూర్తిచేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రగతినగర్ కాలనీ అధ్యక్షుడు తిరుపతిరావు, ఉపాధ్యక్షుడు బాబూరావు, రాము, విియజ్‌కుమార్, ప్రేమ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలి



ఫతేనగర్ బతుకమ్మ రోడ్డులో పర్యటిస్తున్న డీసీ ఇస్లావత్, కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రోడ్లపై పేరుకుపోతున్న చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మూసాపేట్ సర్కిల్ ఉప కమిషనర్ సేవా ఇస్లావత్, కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ పారిశుధ్య కార్మికులకు సూచించారు. మంగళవారం ఉపకమిషనర్‌తో కలిసి ఫతేనగర్ బతుకమ్మ రోడ్డు, శోభనా కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా సతీష్‌గౌడ్ మాట్లాడుతూ.. చెత్త పేరుకుపోవడం వల్ల వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వద్దని కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాములు, శశి, భాగయ్య, శేఖర్, శ్రీను, సురేందర్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ పనులు పూర్తయిన బస్తీలలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని ముస్లిం బస్తీ అలీకాంప్లెక్స్ పక్కన రూ.8లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. అనంతరం బస్తీలో పర్యటించి స్థానికుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ యాదగిరి, డివిజన్ ఏఈ ఆశ, సూపర్‌వైజర్లు రాజేశ్, ప్రకాశ్, సీనియర్ నాయకుడు కర్రె జంగయ్య, డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, కార్యదర్శి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



అపరిశుభ్రంగా ఉన్న గంగారం పెద్ద చెరువు కోనేరు

కోనేరులో వ్యర్థాలను తొలగించాలి

చందానగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గంగారం పెద్ద చెరువు కోనేరు అపరిశుభ్రంగా మారింది. ఇటీవల వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా గణేశుడి విగ్రహాలతో పాటు పూలు తదితర వస్తువులు కోనేరులో వేయడంతో దుర్వాసన వస్తుంది. కోనేరులో ఇనుప కడ్డీలు, ఇనుప ముక్కలు ఉండడంతో ఇబ్బందికరంగా మారింది. నిమజ్జన సమయంలో వేసే వస్తువులను ఎప్పటికప్పుడు తీసివేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. అయితే ఎక్కువ విగ్రహాలు నిమజ్జనం కావడంతో వ్యర్థాలతో కోనేరు అపరిశుభ్రంగా మారింది. దీంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించేలా సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇంకుడుగుంతతో ఇబ్బందులు



తవ్వి వదిలేసిన ఇంకుడు గుంత

చందానగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): చందానగర్ పీజేఆర్ స్టేడియంలో జలమండలి అధికారులు ఇంకుడు గుంత కోసం నడకదారి పక్కన మీటరు లోతు వరకు తవ్వి వదిలేశారు. నెల రోజులు గడిచినా ఇప్పటి వరకు పనులు పూర్తి కాలేదు. నిత్యం ఉదయం, సాయంత్రం సమయాల్లో వందల సంఖ్యలో వృద్ధులు ఇక్కడ వాకింగ్ చేస్తుంటారు. దారి పక్కనే గుంత ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అందులో పడితే తీవ్ర గాయాలు అవుతాయని వాకర్స్ అంటున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కోరుతున్నారు.

పిల్లలను కిడ్నాప్ చేసే యత్నం చేసిన మహిళపై కేసు



పూనం

రాయదుర్గం, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లో మంగళవారం మధ్యాహ్నం పూనం అనే మహిళ చిన్న పిల్లలను కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించింది. ఆమెను గమనించిన స్థానికులు పట్టుకొని దేహశుద్ధి చేసి గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితురాలిని విచారించగా పొంతన లేని సమాధానాలు చెబుతూ మతిస్థిమితం లేనట్టుగా ప్రవర్తించింది. దీంతో ఆమెను రెస్క్యూ హోమ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

సామాజిక చైతన్య స్ఫూర్తి 'కాళోజీ': అదనపు కలెక్టర్

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమం, రజాకార్ల వ్యతిరేక పోరాటంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు భాగస్వామ్యం చాలా గొప్పదని అదనపు కలెక్టర్ కదివరన్ అన్నారు. వివిధ అంశాలపై ఆయన ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని నింపారని గుర్తుచేశారు. కాళోజీ నారాయణరావు 111వ జయంతిని కలెక్టరేట్‌లో మంగళవారం అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ కదివరన్ మాట్లాడుతూ.. తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లిష్ బాషల్లో ప్రావీణ్యం కలిగిన కాళోజీ తన కవిత్వం ద్వారా సామాజిక సమస్యలు, ప్రజల కష్టాలు, పోరాటాలు, ఆశయాలను ప్రతిబింబించారని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి, డీఆర్ఓ వెంకటాచారి, బీసీ సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

మాటలు కాదు.. పనులు చేయాలి

- అప్పుడే కార్యక్రమాలు విజయవంతం
- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ జనార్దన్ రెడ్డి



సదస్సులో పాల్గొన్న రిటైర్డ్ ఐఏఎస్ జనార్దన్ రెడ్డి, ప్రతినిధులు

రాయదుర్గం, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మాటలు ఆపి పనులు చేసినప్పుడే కార్యక్రమాలు విజయవంతం అవుతాయని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ బి.జనార్దన్ రెడ్డి అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా క్యాంపస్‌లో సాంకేతిక ఆవిష్కరణల ద్వారా వ్యర్థాల నిర్వాహణ అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు మంగళవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తాను మున్సిపల్ కమిషనర్‌గా ఉన్నప్పుడు తడి చెత్త, పొడి చెత్త కోసం వేర్వేరు డబ్బాలను 14 లక్షల కుటుంబాలకు అందించామన్నారు. అయితే కొందరు వాటి ప్రాధాన్యత తెలియక ఇంట్లోని ఇతర అవరాలకు వాడుకున్నారన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కోట్లాది మంది తమ పిల్లలకు టీకాలు వేయించడానికి కారణం దాని ప్రాధాన్యత తెలియడమేనని,వ్యర్థాలను తగ్గించుకోవాలనే ఆలోచన కూడా అలానే ఉంటే కోట్లాది టన్నుల చెత్త ఉత్పత్తి కాదన్నారు. మాజీ మున్సిపల్ సెక్రటరీ ఎం.జగదీశ్వర్ మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ఏటా 116 బిలియన్ టన్నుల వ్యర్థాలు పర్యావరణాన్ని నాశనం చేస్తున్నాయన్నారు. కేవలం 11 శాతం మాత్రమే రీసైక్లింగ్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్‌రావు, సదస్సు టెక్నికల్ చైర్మన్ డాక్టర్ ఐ.సత్యనారాయణ, డాక్టర్ చంద్రకళ, డాక్టర్ ఆది నరేష్, నాగమల్లేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

గణపతి పూజలు.. నిమజ్జనాలు



గణేశుడికి పూజలు చేసిన ఎమ్మెల్యే గాంధీ

చందానగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని పలు మండపాల్లో వినాయకుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. సిద్ది వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతిని సాంస్కృతిక కార్యక్రమాలు, ఊరేగింపులతో నిమజ్జనం చేశారు. భవానీపురం గణనాథుని లడ్డూను కాలనీ మాజీ అధ్యక్షుడు సుందర్‌కుమార్‌రూ.1లక్షకు దక్కించుకున్నాడు. రాజీవ్‌గృహకల్పలో 24వ అపార్ట్‌మెంట్ వద్ద ఉన్న మండపంలో భక్తులు పూజలు చేశారు.

కొండాపూర్ డివిజన్‌లో..

గచ్చిబౌలి, సెప్టంబరు 9 (ఆంధ్రజ్యోతి): వినాయకచవితిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన గణపతులకు కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండనగర్, ప్రేమ్‌నగర్ ఏ, బీ బస్తీలలో మంగళవారం ఎమ్మెల్యే గాంధీ పూజలు చేశారు. పూజల అనంతరం మండపాల నిర్వాహకులు గణపతి విగ్రహాలను శోభయాత్రగా తీసుకువెళ్లి మల్కం చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1పై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు



సమావేశంలో పాల్గొన్న జేఏసీ ప్రతినిధులు, నిరుద్యోగులు

పంజాగుట్ట, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గ్రూప్-1 ఫలితాలపై హైకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని పలువురు నిరుద్యోగులు అన్నారు. స్థానికసంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే స్థానిక ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో కాంగ్రెస్ ప్రభుత్వానికి చూపుతామని హెచ్చరించారు. ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చినా నోటిఫికేషన్లు ఎందుకు ఇవ్వడం లేదు, ఖాళీలు ఎందుకు భర్తీ చేయడం లేదని వారు ప్రశ్నించారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో 'రెండు లక్షల ఉద్యోగాల సాధన కోసం నిరుద్యోగుల పోరుబాట' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. జేఏసీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. నిరుద్యోగ యువత మీద రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని మండిపడ్డారు. స్థానికసంస్థల ఎన్నికలకు ముందే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలన్నారు. ఝాన్సీ, ఎడపాక రవి, బండారి రాజు, కృష్ణమూర్తి, ఉమ, వర్ధన్, గోపీచంద్, హుస్సేన్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

17 నుంచి తెలంగాణ విమోచన దినోత్సవాలు

గచ్చిబౌలి, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): తెలంగాణ విమోచన దినోత్సవాలను 15 రోజులపాటు వైభవంగా నిర్వహించేందుకు రంగారెడ్డి జిల్లా బీజేపీ సన్నద్ధమౌతోంది. అందులో భాగంగా సోమవారం రాత్రి జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మసీదు బండ పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి ఈ నెల 17 నుంచి అక్టోబరు 2 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. జిల్లా పరిధిలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించనున్నట్లు పార్టీ నాయకుడు రాధాకృష్ణయాదవ్ తెలిపారు. అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా పాదయాత్రలు, శోభాయాత్రలు నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమాల్లో బీజేపీ కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.



కార్పొరేటర్‌ను కలిసిన కాలనీవాసులు

ఎస్బీఐ కాలనీలో సమస్యలు పరిష్కరించండి

మియాపూర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ ఎస్బీఐ కాలనీలో సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు మంగళవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌ను కోరారు. కాలనీలో పర్యటిస్తే సమస్యల తీవ్రత తెలుస్తుందని కార్పొరేటర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సమస్యలను అధికారులతో కలిసి పరిశీలిస్తానని, ఎమ్మెల్యే సహకారంతో కాలనీలోని అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.



హైటెన్షన్ రోడ్డులో పర్యటిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు, అధికారులు

రోడ్డు పనులను త్వరలో ప్రారంభిస్తాం

హైదర్‌నగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆదిత్యనగర్ హైటెన్షన్ రోడ్డులో త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం విద్యుత్, జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసులతో కలిసి ఆదిత్యనగర్ రోడ్డులో పర్యటించారు. హైటెన్షన్ రోడ్డులో పోల్స్, ట్రాఫిక్ అనుమతులు వంటి విషయాలపై అధికారులతో మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులకు ఆయన సూచించారు. ట్రాఫిక్ సీఐ జానయ్య, ఏఈ రాజీవ్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ మహదేవ్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వివేకానంద్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీ సంఘాల నాయకులు

విన్నపాలు వినవలే..!

నియోజకవర్గానికి చెందిన పలు కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మంగళవారం పేట్‌బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో కలిశారు. తమ కాలనీల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయన వినతిపత్రాలు అందజేశారు. త్వరలోనే ఆయా సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెలే వారికి హామీ ఇచ్చారు.

-పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి)

సంజీవయ్యనగర్‌లో మురుగు సమస్య పరిష్కారం



డ్రైనేజీ పైప్‌లైన్‌లో వ్యర్థాలను తొలగిస్తున్న సిబ్బంది

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ సంజీవయ్యనగర్‌లో కొన్ని నెలలుగా భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ నుంచి మురుగునీరు లీకవుతూ రోడ్లపై పారడంతో పాటు ఇళ్లలోకి చేరుతుండటంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈనెల 9న ఆంధ్రజ్యోతిలో 'సార్లూ.. ఇటు వైపు చూడరూ?', డ్రైనేజీ వ్యవస్థ అధ్వానం, ఫిర్యాదు చేసినా పట్టించుకోరు అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మంగళవారం డ్రైనేజీ పైప్‌లైన్‌లోని వ్యర్థాలను తొలగించి పైప్‌లైన్‌లో మురుగు నీరు సాఫీగా వెళ్లేలా చేసి సమస్యను పరిష్కరించారు. సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన ఆంధ్రజ్యోతికి స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

థీమ్‌పార్కులో పార్కింగ్ చేసిన కార్ల తొలగింపు

షాపూర్‌నగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): టీఎస్ఐఐసీ కాలనీలో ఉన్న థీమ్‌పార్కు కార్ల పార్కింగ్‌కు అడ్డాగా మారిందని సోమవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. చిన్నారుల్లో క్రీడా నైపుణ్యం పెంపునకు ఉపయోగపడాల్సి పార్కులో కొందరు కార్లను పార్కింగ్ చేస్తున్నారు. దీనిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో సంబంధిత అధికారులు స్పందించారు. పార్కులో పార్కింగ్ చేసిన కార్లను సోమవారం తొలగించారు.పార్కులో పార్కింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు దర్శకుడు సీఎస్ రావు శతజయంతి వేడుకలు

షాపూర్‌నగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ సినీ దర్శకుడు సీఎస్ రావ్ శతజయంతి వేడుకలు బుధవారం ఆయన కుమార్తె దేవీకృష్ణ, రోటరీక్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఖైరతాబాద్‌లోని భాస్కర్ ఆడిటోరియంలో సాయంత్రం 6.30 గంటలకు జరుగుతాయని టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరథ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సీఎస్‌రావ్ (చిత్తజల్లు శ్రీనివాసరావు) ఎన్నో అద్భుతమైన 57 తెలుగు చిత్రాలకు దర్శకత్వం వహించారని, ఎన్‌టీఆర్‌తో ఆయన 17 చిత్రాలు తీయడం విశేషం.

మైనార్టీలు, ఎస్సీల సమస్యలపై మంత్రికి వినతి



రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని ఆయన నివాసంలో మంగళవారం కలిసి మైనార్టీలు, ఎస్సీల సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అంద జేస్తున్న కుత్బుల్లాపూర్ ఏ-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్‌గౌడ్, పూర్ణచందర్‌రావు. -పేట్‌బషీరాబాద్ (ఆంధ్రజ్యోతి)

ప్రజాకవి కాళోజీ సేవలు చిరస్మరణీయం



కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమిషనర్ కృష్ణారెడ్డి



దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో నివాళులర్పించిన కమిషనర్ వెంకటేశ్వరనాయక్ తదితరులు

దుండిగల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ భాష సంస్కృతి కోసం ప్రజాకవి కాళోజీ నారాయణరావు చేసిన సేవలు మరువలేమని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, తెలంగాణ యాస రచనలతో తెలంగాణ ప్రజలను చైతన్యపర్చారని గుర్తు చేశారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కొంపల్లి పురపాలక సంఘంలో..

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా కొంపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కొంపల్లి కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి సిబ్బందితో కలిసి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం డీఈ తిరుపతి, మేనేజర్ శ్రీనివాస్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.



భాస్కరరావుకు ఎల్‌ఓసీని అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

పేదల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ అండ: కూన

షాపూర్‌నగర్, సెప్టెంబరు 9 (ఆంధ్ర జ్యోతి): పేదల వైద్య చికిత్సలకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోందని, అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో పొందిన వారు, పొందుతున్న వారు ప్రభుత్వ ఆర్థిక సాయం పొందేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందిన గాజులరామారం నివాసి దుంపల భాస్కరావుకు మంగళవారం శ్రీశైలంగౌడ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 2. 50 ఎల్‌ఓసీని అందజేశారు.అనారోగ్యానికి గురైన భాస్కర్‌రావు రెండురోజుల క్రితం మాజీ ఎమ్మెల్యేను కలిసి ఆర్థిక సాయం మంజూరు చేయించాలని కోరగా,ఆయన ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సాయం మంజూరు చేయించారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.కార్యక్రమంలో దుగ్యాల ప్రసాద్, మురళి, లక్ష్మయ్య, నరసింహమూర్తి, శ్రీనివాస్, మల్లేష్ పాల్గొన్నారు.

అక్రమ పార్కింగ్‌పై పోలీసులకు ఫిర్యాదు

గాజులరామారం, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం డివిజన్ మహాదేవపురం కాలనీలోని 40 ఫీట్ల రోడ్డుతో పాటు అంతర్గత రోడ్లపై బోర్‌వెల్ వాహనాలను అక్రమంగా పార్కింగ్ చేయడం వల్ల స్థానికుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందని కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తెలిపారు. ఆ వాహనాలపై పని చేసే సిబ్బంది రాత్రిపూట మద్యం తాగి సమీపంలో ఇళ్లు నిర్మించుకుంటున్న వారితో అసభ్యంగా ప్రవర్తిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ సభ్యులు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సీఐ నర్సింహకు మంగళవారం ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ దుగ్యాల ప్రసాద్, రామచంద్రారెడ్డి, దిలీప్‌కుమార్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఆగం పాండుముదిరాజ్

ఉపాధ్యాయ వృత్తి ఎంతో శ్రేష్ఠమైంది

నిజాంపేట సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి ఎంతో శ్రేష్ఠమైందని బాచుపల్లి మాజీ సర్పంచ్ ఆగం పాండు ముదిరాజ్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్స వం సందర్భంగా ఎస్ఎంసీ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను ఆయన ఘనంగా సన్మానించారు. గత 18 ఏళ్లుగా తాము ఉపాధ్యాయులను సన్మానిస్తున్నామని పాండుముదిరాజ్ తెలిపారు. కార్య క్రమంలో బాచుపల్లి ప్రైమరీ జిల్లా పరిషత్ హైస్కూల్ బాచుపల్లి, రాజీవ్‌గాంధీనగర్ ప్రైమరీ హైస్కూల్, సాయినగర్‌కాలనీ, ఇందిరానగర్ ప్రైమరీ హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుక్కలకు ఉచిత వ్యాక్సినేషన్

దుండిగల్, సెప్టెంబరు 9 (ఆంధ్ర జ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీలో 100 రోజుల కార్యక్రమంలో భాగంగా బ్లూక్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వీధి, పెంపుడు కుక్కలకు మంగళవారం ఉచిత వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను దుండిగల్ వార్డు కార్యాలయంలో నిర్వహించారు. ము న్సిపల్‌లోని అన్ని వార్డుల్లో 264 కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేశారు. అలాగే 21 వీధిల్లో వీధి కుక్కలను ఆపరేషన్ కోసం ఏబీసీ సెంటర్‌కు పంపించారు. ఇప్పటి వరకు మున్సిపాలిటీ లోని 2159 కుక్కలకు ఆపరేషన్ చేసేందుకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేసినట్లు బ్లూక్రాస్ సొసైటీ షెల్టర్ డైరెక్టర్ ఆర్ఎస్‌కె కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వరనాయక్, దుండిగల్ వెటర్నరీ డాక్టర్ శైలజ, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ స్వాతిక్ పాల్గొన్నారు.

నేను చనిపోలేదు.. బతికే ఉన్నా!

● పోస్ట్‌మెన్ నిర్వాకంతో ఓ అడ్వకేట్‌కు ఇబ్బందులు

దుండిగల్, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): దుండిగల్ గ్రామంలో ఓ పోస్ట్‌మెన్ నిర్వాహకంతో బతికున్న వ్యక్తి తాను చనిపోలేదని నిరూపించుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. బాధితుడు న్యాయవాది కావడం విశేషం.. వివరాల్లోకి వెళ్తే.. దుండిగల్ గ్రామానికి చెందిన లద్దిపీర్ల అజయ్‌గౌడ్(35) లాయర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఇటీవల ఇతను నగరంలోని మార్గదర్శి చిట్‌ఫండ్ కంపెనీలో చిట్ వేశాడు. చిట్‌ఫండ్ కంపెనీ వారు ఆగస్టు 30వ తేదీన ఇతడికి అగ్రిమెంట్ పేపర్లను కవర్‌లో పెట్టి స్పీడ్ పోస్టులో పంపించారు. దుండిగల్ గ్రామ పోస్ట్‌మెన్ ఆ కవర్‌ను అజయ్‌గౌడ్‌కు నేరుగా అందించాల్సి ఉండగా, సరైన విచారణ చేయకుండానే అజయ్‌గౌడ్ చనిపోయాడని రాసి మార్గదర్శి చిట్‌ఫండ్‌కు తిరిగి పంపించాడు. ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం చిట్‌ఫండ్ కంపెనీ నుంచి అజయ్‌గౌడ్ కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. దాని సారాంశం విన్న అతను ఒక్కసారిగా అవాక్కయ్యాడు. నేను బతికే ఉన్నానని వారికి చెప్పుకున్నాడు. కాగా, ఇదేమిటని తాను పోస్ట్‌మెన్‌ను ప్రశ్నిస్తే.. "లెటర్ డెలివరీ చేసేందుకు వస్తే చుట్టుపక్కల వాళ్లు నీవు చనిపోయావని చెప్పారు, అదే తాను రాసి లెటర్‌ను వె నక్కి పంపాను" అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడని బాధితుడు వాపోయాడు. పోస్ట్‌మెన్‌పై దుండిగల్ పోలీసులతో పాటు పోస్టల్ అధికారులకు ఫిర్యాదు చేస్తానని ఆయన తెలిపాడు. ఏదేమైనా ... బతికున్న అజయ్‌గౌడ్‌కు తాను చనిపోలేదని నిరూపించుకోవాల్సిన దుస్థితి రావడం విచారకరం.

చెత్తను ఎక్కడపడితే అక్కడ కాల్చొద్దు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేసి కాల్చడం వల్ల ఎన్నో అనర్థాలకు దారి తీస్తోందని కొంపల్లి పురపాలక సంఘం కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి అ న్నారు. కొంపల్లి పురపాలక సంఘం పరిధిలో ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యాక్రమంలో భాగంగా బహిరంగ ప్రదేశాలు, రహదారుల్లో చెత్తను వేసి కాల్చడం వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తూ అధికారులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చెత్తను కాల్చడం వల్ల వచ్చే అనర్థాలపై కమిషనర్ కృష్ణారెడ్డి అవగాహన కల్పించారు. ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్తను పడేసి కాల్చడాన్ని నిషేధించాలని కోరారు.

'గ్రూప్-1'పై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

● తెలంగాణ నిరుద్యోగ జేఏసీ

పంజాగుట్ట, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గ్రూప్-1 ఫలితాలపై హైకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని పలువురు నిరుద్యోగులు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే స్థానిక ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో కాంగ్రెస్ ప్రభుత్వానికి చూపుతామని హెచ్చరించారు. ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చినా నోటిఫికేషన్లు ఎందుకు ఇవ్వడం లేదు, ఖాళీలు ఎందుకు భర్తీ చేయడం లేదని వారు ప్రశ్నించారు. మంగళవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో రెండు లక్షల ఉద్యోగాల సాధన కోసం నిరుద్యోగుల పోరుబాట' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. జేఏసీ అధ్యక్షుడు మోతీలాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగులు పాల్గొన్నారు. స్థానికసంస్థల ఎన్నికలకు ముందే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఝాన్సీ, ఎడపాక రవి, బండారి రాజు, కృష్ణమూర్తి, ఉమ, వర్ధన్, గోపీచంద్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు..



భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షు రాలిగా నియమితురాలైన కొల్లి మాధవిని ఆమె నివాసంలో మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న బౌరంపేట మాజీ సర్పంచ్, మేడ్చల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షురాలు కొమ్ము మంగమ్మ.

-దుండిగల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి):